(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 241 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 12-06 - 2026 పేజీలు : 6 Digital Edition



## సీఎంగా బాధ్యతల తర్వాత తొలిసారి.. ప్రధాని మోదీతో డీకే శివకుమార్ భేటీ

రాష్ట్రాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి

బెంగళూరు మెట్రో, రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రధానంగా చర్చ

గత ప్రభుత్వ వైఖరికి భిన్నంగా నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్న శివకుమార్

కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం డీకే శివకుమార్ తొలిసారిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. గురువారం ఢిల్లీలో ఈ భేటీ జరిగింది. కర్ణాటక రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన ప్రధానిని కోరారు.



# రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

న్యూఢిల్లీ :
తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ ప్రధాని నరేంద్ర మోడీతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.
సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 2లో



## ప్రధాని స్టార్మర్‌కు భారీ షాక్: నిధుల వివాదంతో మంత్రి పదవికి హీలీ గుడ్‌బై

బ్రిటన్ రాజకీయాల్లో గురువారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని కీర్ స్టార్మర్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దేశ రక్షణ రంగానికి కేటాయించిన నిధులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ రక్షణ శాఖ మంత్రి జాన్ హీలీ తన పదవికి రాజీనామా చేశారు. 2లో

సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో

# దేశాభివృద్ధి

కేంద్ర, రాష్ట్రాల సమిష్టి కృషే కీలకం

రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం మార్గదర్శకంగా ఉండాలి : నిటి ఆయోగ్ 11వ పాలక మండలి భేటీలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ :రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, చర్చలు, ఇచ్చిపుచ్చుకోవడం మార్గదర్శకంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. వికసిత్ భారత్ దార్శనికత దిశగా రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, కలిసి పనిచేయడానికి వీలు కల్పించే ఒక సహకార వేదికగా నిటి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదని తెలిపారు. గురువారం నాడిక్కడ రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో ప్రధాని అధ్యక్షతన నిటి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశం జరిగింది. ‘2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్య సాధన కోసం అందరికీ సమ్మిళిత అభివృద్ధి ఫలాలు’ను ఈ సంవత్సరం ఇతివృత్తంగా ఎంపిక చేశారు.-దేశంలో ప్రతి ఒక్కరికీ నిర్దిష్ట, గణనీయమైన ఫలితాలను అందించడానికి అవలంభించాల్సిన విధానంపై పాలక మండలి సమావేశంలో చర్చించారు. 2లో



## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి

తొలి దశలో 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు కొత్త భవనాలు నిర్మిస్తున్నట్టు పొంగులేటి వెల్లడి

దీని ద్వారా శిథిలావస్థలో ఉన్న భవనాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వెల్లడి

భవనాల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. 2లో



## ఈ రాత్రే ఇరాన్‌పై తీవ్ర దాడులు: ట్రంప్ సంచలన ప్రకటన

ఇరాన్ కీలక ఆయిల్ కేంద్రమైన ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటామని వెల్లడి

ఇప్పటికే ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న సైనిక ఘర్షణలు

దాడుల హెచ్చరికల మధ్యే కొనసాగుతున్న దౌత్యపరమైన చర్చలు

అమెరికా - ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి పతాకస్థాయికి చేరాయి. 2లో



# బండపై బాదుడు

బెజ్జూరు, జూన్ 11 :
సామాన్యుడి వంట గదిలో మరోమారు ‘గ్యాస్’ మంటలు రేగాయి. నిత్యం పెరుగుతున్న ధరలతో ఇప్పటికే సతమతం అవుతున్న పేద, మధ్యతరగతి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మరోసారి వడ్డన వదిలింది. గృహావసరాలకు వినియోగించే(డొమెస్టిక్) గ్యాస్ సిలిండర్ ధరను రూ.29పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెంచిన ధరలు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రకటించడంతో వినియోగదారులు ఒక్కసారిగా బిత్తరపోతున్నారు. 2లో



## బెంగాల్‌లో భారీ అగ్నిప్రమాదం.. 4,000 ఈవీఎంలు దగ్ధం..

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఉన్న ఒక ప్రభుత్వ భవనంలో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 4,000 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు, అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. 2లో

## సీఎంగా బాధ్యతల తర్వాత తొలిసారి.. ప్రధాని మోదీతో డీకే శివకుమార్ భేటీ

**రాష్ట్రాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి**
**బెంగళూరు మెట్రో, రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రధానంగా చర్చ**
**గత ప్రభుత్వ వైఖరికి భిన్నంగా నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్న శివకుమార్**

కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం డీకే శివకుమార్ తొలిసారిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. గురువారం ఢిల్లీలో ఈ భేటీ జరిగింది. కర్ణాటక రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన ప్రధానిని కోరారు.

జూన్ 3న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్, తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన 11వ నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం నీతి ఆయోగ్ సమావేశాలను బహిష్కరించగా, అందుకు భిన్నంగా శివకుమార్ ఈ సమావేశానికి హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రంతో సమన్వయంతో పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనే సంకేతాలను ఆయన ఈ సందర్భంగా ఇచ్చారు.

ప్రధానితో భేటీకి ముందు శివకుమార్ కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్లు, పెరిఫెరల్ రింగ్ రోడ్లు, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలని కోరారు. బెంగళూరు మెట్రో ఫేజ్-2 సవరించిన అంచనాలకు, అలాగే ఫేజ్-3 ప్రాజెక్టుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు బెంగళూరు నుంచి మైసూరు, తుమకూరు, కోలార్ నగరాలను అనుసంధానిస్తూ రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ ఏర్పాటుపై కూడా చర్చించారు.

ప్రధాని మోదీతో జరిపిన చర్చలు అత్యంత ఫలప్రదంగా, నిర్మాణాత్మకంగా సాగాయని శివకుమార్ వెల్లడించారు. రాష్ట్ర సంక్షేమం, ప్రగతి కోసం కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని గతంలో ప్రధాని ఇచ్చిన హామీని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి

**తొలి దశలో 125 తహసీల్దార్, 11 ఆర్డీవో**
**కార్యాలయాలకు కొత్త భవనాలు నిర్మిస్తున్నట్టు పొంగులేటి వెల్లడి**
**దీని ద్వారా శిథిలావస్థలో ఉన్న భవనాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వెల్లడి**
**భవనాల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**

రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.తొలి దశలో భాగంగా 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఒకే నమూనాలో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాల సమస్యకు దీని ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తుది డిజైన్లను ఖరారు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

మరోవైపు, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు.

గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని విమర్శించిన మంత్రి, తాము కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేశామని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## బెంగాల్‌లో భారీ అగ్నిప్రమాదం.. 4,000 ఈవీఎంలు దగ్ధం..

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఉన్న ఒక ప్రభుత్వ భవనంలో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 4,000 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు, అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఇది విధ్వంసక చర్య కావొచ్చని బెంగాల్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి చంద్రిమ భట్టాచార్య అనుమానం వ్యక్తం చేశారు .కోల్‌కతాలోని అలీపూర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రభుత్వ భవనంలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు వేగంగా వ్యాపించడంతో భవనంలో ఉంచిన వేలాది ఈవీఎంలు కాలిపోయాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది దాదాపు 24 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈవీఎంలను ఉంచిన ప్రాంతంలోనే మంటలు తీవ్రంగా వ్యాపించడం పలు అనుమానాలకు తావిస్తోంది (4000 )‘అగ్నిప్రమాదంలో దాదాపు 4 వేల ఈవీఎంలు కాలిపోయాయి ఈ ఈవీఎంలను ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సమయంలో పది నియోజకవర్గాల్లో ఉపయోగించారు. ఇది సాధారణ అగ్ని ప్రమాదంలా కనిపించడం లేదు. ఏదైనా కుట్ర జరిగిందా అనే అంశాన్ని దర్యాప్తు చేస్తున్నాం. ఫోరెన్సిక్ నివేదిక అనంతరం పూర్తి స్పష్టత వస్తుంది’ అని బెంగాల్ మంత్రి కౌశిక్ చౌధురీ తెలిపారు.

## రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ ప్రధాని నరేంద్ర మోడీతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్--2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్--2లో ఏడు కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు రూ.38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు.

**?ట్రిపుల్ ఆర్ పనులకు ఆమోదం తెలపండి**

హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్ఏఐకి రూ.626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.?హైదరాబాద్--అమరావతి--బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు.

120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. ?వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనుల గురించి ప్రస్తావన వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ది చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం-2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

## ‘బండ’ బాదుడు

**బెజ్జూరు, జూన్ 11 :**

సామాన్యుడి వంట గదిలో మరోమారు ‘గ్యాస్’ మంటలు రేగాయి. నిత్యం పెరుగుతున్న ధరలతో ఇప్పటికే సతమతం అవుతున్న పేద, మధ్యతరగతి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మరోసారి వడ్డన వదిలింది. గృహావసరాలకు వినియోగించే(డొమెస్టిక్) గ్యాస్ సిలిండర్ ధరను రూ.29పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెంచిన ధరలు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రకటించడంతో వినియోగదారులు ఒక్కసారిగా బిత్తరపోతున్నారు. కాగా మూడు నెలల క్రితం మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను ఏకంగా రూ.60మేర పెంచి షాక్ ఇచ్చింది. ఆ భారం నుంచి కోలుకోకముందే ఇప్పుడు మరోమారు రూ.29పెంచింది. తాజా పెంపుతో జిల్లాలో గ్యాస్ సిలిండర్ ధర రికార్డు స్థాయిలో రూ.1013నుంచి ప్రాంతాలను బట్టి రూ.1021వరకు ఉంది. సిలిండర్ ధర రూ,వ్యయి దాటడంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఏం చేయాలో పాలుపోక తలలు పట్టుకుంటున్నారు.

గ్యాస్ సిలిండర్ ధర నెలలో రెండుసార్లు పెంచడంతో పేద ప్రజలకు భారంగా మారింది. దీంతో గ్యాస్ కొనలేని పరిస్థితి నెలకొంది. ఇలా ధరలు పెరుగుతూ పోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏం కావాలి. పేదల ప్రభుత్వమని చెప్పుకుంటున్న ప్రధాని మోదీ ఇలా సామా న్యులను ఇబ్బంది పెట్టేలా ఇష్టాను సారంగా ధరలు పెంచుకుంటు వెళ్లడం సరికాదు. పెరిగిన ధరలను ప్రభుత్వం తక్షణమే నియంత్రించాలి.

## ప్రధాని స్టార్మర్‌కు భారీ షాక్: నిధుల వివాదంతో మంత్రి పదవికి హీలీ గుడ్‌బై

బ్రిటన్ రాజకీయాల్లో గురువారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని కీర్ స్టార్మర్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దేశ రక్షణ రంగానికి కేటాయించిన నిధులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ రక్షణ శాఖ మంత్రి జాన్ హీలీ తన పదవికి రాజీనామా చేశారు. పెరుగుతున్న ప్రపంచ ముప్పుల నుంచి దేశాన్ని కాపాడటానికి ప్రభుత్వం ప్రతిపాదించిన ‘డిఫెన్స్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్’ ఏమాత్రం సరిపోదని ఆయన స్పష్టం చేశారు.

ఈ మేరకు ప్రధాని స్టార్మర్‌కు రాసిన రాజీనామా లేఖను హీలీ బహిర్గతం చేశారు. “ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో దేశ రక్షణకు అవసరమైన దానికంటే చాలా తక్కువ నిధులను కేటాయించారు. సైన్యానికి తగిన వనరులు లేని ఏ ఒప్పందాన్ని నేను అంగీకరించలేనని ముందే మిమ్మల్ని హెచ్చరించాను” అని ఆ లేఖలో పేర్కొన్నారు.

దేశ రక్షణకు అవసరమైన వనరులను కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఆర్థిక శాఖ కూడా అందుకు సుముఖంగా లేదని హీలీ ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల సైనిక సంసిద్ధత క్షీణించి, సిబ్బందికి భద్రతా పరమైన ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, తద్వారా దేశ భద్రతకే ముప్పు కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవలే ఆరోగ్య శాఖ మంత్రి వెస్ స్ట్రీటింగ్ రాజీనామా చేసిన నేపథ్యంలో, ఇప్పుడు రక్షణ మంత్రి కూడా వైదొలగడం స్టార్మర్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలను ప్రతిబింబిస్తోంది. రక్షణ, ఆర్థిక మంత్రిత్వ శాఖల మధ్య ఈ బడ్జెట్ ప్రణాళికపై నెలల తరబడి చర్చలు సాగుతూనే ఉన్నాయి. రష్యా వంటి దేశాల నుంచి ఎదురవుతున్న ముప్పులను ఎదుర్కోవడానికి సైనిక బడ్జెట్ పెంచాలని ఉన్నతాధికారులు కోరుతున్న తరుణంలో జాన్ హీలీ రాజీనామా చేయడం గమనార్హం.

## ఈ రాత్రే ఇరాన్‌పై తీవ్ర దాడులు: ట్రంప్ సంచలన ప్రకటన

అమెరికా - ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి పతాకస్థాయికి చేరాయి. ఇరాన్‌పై ఈ రాత్రే భారీస్థాయిలో దాడులు చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. సమీప భవిష్యత్తులో ఇరాన్‌కు చెందిన కీలక చమురు క్షేత్రాలను, ముఖ్యంగా ఖర్గ్ ద్వీపాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.గురువారం తన ట్రూత్ సోషల్ ఖాతా ద్వారా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. “ఈ రాత్రే అమెరికా బలగాలు ఇరాన్‌పై అత్యంత తీవ్రమైన దాడులు చేయనున్నాయి. త్వరలోనే ఖర్గ్ ద్వీపంతో పాటు ఇతర చమురు మౌలిక సదుపాయాల కేంద్రాలను స్వాధీనం చేసుకుంటాం. వారి చమురు, గ్యాస్ మార్కెట్లపై పూర్తి నియంత్రణ సాధిస్తాం” అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.ఇప్పటికే ఇరు దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇటీవల ఇరాన్‌కు చెందిన గగనతల రక్షణ, నిఘా వ్యవస్థలపై అమెరికా దాడులు నిర్వహించింది. మరోవైపు, తమ అపాచీ హెలికాప్టర్‌ను ఇరాన్ కూల్చివేసిందని అమెరికా ఆరోపిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలు అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.పర్షియన్ గల్ఫ్‌లో ఉన్న ఖర్గ్ ద్వీపం, ఇరాన్ చమురు ఎగుమతులకు ప్రధాన కేంద్రం. ఆ దేశం నుంచి జరిగే ముడి చమురు ఎగుమతుల్లో సుమారు 90 శాతం ఇక్కడి నుంచే సాగుతాయి. ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటామని ట్రంప్ ప్రకటించడం ప్రపంచ దేశాల్లో ఆందోళన కలిగిస్తోంది. సైనిక చర్యల హెచ్చరికల కొనసాగుతున్నప్పటికీ, ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు కూడా జరుగుతున్నాయని, అయితే అవి మందకొడిగా సాగుతున్నాయని తెలుస్తోంది.

## సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో దేశాభివృద్ధి

ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ఎ.రేవంత్‌రెడ్డి, ఎన్.చంద్రబాబు నాయుడుతో పాటు అన్ని రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా కేంద్రమంత్రులు, నిటి ఆయోగ్ వైస్ చైర్మెన్, సభ్యులు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) పాల్గొన్నారు. ‘2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్య సాధన కోసం అందరికీ సమ్మిళిత అభివృద్ధి ఫలాలు’ను ఈ సంవత్సరం ఇతివృత్తంగా ఎంపిక చేశారు.-దేశంలో ప్రతి ఒక్కరికీ నిర్దిష్ట, గణనీయమైన ఫలితాలను అందించడానికి అవలంభించాల్సిన విధానంపై పాలక మండలి సమావేశంలో చర్చించారు. అలాగే సమ్మిళిత మానవాభివృద్ధి ప్రాథమిక ప్రణాళిక పైనా చర్చలు జరిపారు. “1. మూలాధార మానవ పెట్టుబడి, రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సన్నద్ధంగా ఉండే నైపుణ్యాలు. 2. ఉత్పాదక ఉపాధికల్పన, ఔత్సాహిక పారిశ్రామికత్వం, వికేంద్రీకరించిన అభివృద్ధి. 3. ఆరోగ్యం, పోషణ, సంక్షేమం. 4. అందరికీ సమాన అవకాశాలు, ఆత్మగౌరవం” వంటి నాలుగు ముఖ్యాంశాల ఆధారంగా చర్చలు నిర్వహించారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా ఔత్సాహిక పారిశ్రామికత్వాన్ని, నైపుణ్యాల సాధనను ప్రోత్సహించడంతో పాటు దీర్ఘకాలం పాటు మనుగడలో ఉండే ఉద్యోగావకాశాలను కల్పించడానికి ఏయే చర్యలు తీసుకోవాలన్నదాని గురించి కూడా చర్చించారు. పాలన, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ), భాగస్వామ్యాలు, డేటా ఆధారిత వ్యవస్థలు సహా ప్రధాన సహాయకారి అంశాలను వినియోగించుకుంటూ ఒక కార్యాచరణ నమూనాను రూపొందించడంపై దృష్టి సారించారు. సమ్మిళిత మానవ అభివృద్ధిపై జాతీయ దృష్టికోణానికి, రాష్ట్రాల దృష్టికోణాలకు మధ్య పొందికను సమకూర్చడంపై చర్చలు జరిపారు. ఫలితంగా సమాన, దీర్ఘకాలిక అభివృద్ధి దిశగా ఏకీకృత, సహకార ప్రధాన విధానాన్ని అమలు చేయడానికి మార్గం సుగమం అవుతుందని చర్చల్లో వివరించారు.?నిటి ఆయోగ్ పాలక మండలి 2025 డిసెంబరు 26 నుంచి 28 మధ్య నిర్వహించిన ముఖ్య కార్యదర్శుల 5వ జాతీయ సమావేశం సిఫారసులు “1. బాల్యంలో ముందస్తు విద్యాబోధన: పునాదిని వేయడం. 2. పాఠశాల విద్యాబోధన: మూలాధారంగా నిలిచే నిర్మాణం. 3. నైపుణ్యాలను నేర్పించడం: భవిష్యత్తు అవసరాల కోసం సన్నద్ధులై ఉండే శ్రమ శక్తి. 4. ఉన్నత విద్యాబోధన: జ్ఞానాధారిత ఆర్థికవ్యవస్థను ఏర్పాటు చేయడం. 5. క్రీడలు, పాఠ్యాంశేతర కార్యకలాపాలు: తరగతి గదులకు ఆవల సన్నాహక చర్యలు”పై కూడా ఈ సమావేశంలో చర్చించారు.సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో దేశ అభివృద్ధి : మోడీఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడు తూ.. అభివృద్ధి చెందిన దేశం అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేసుకోవడంలో కేంద్ర, రాష్ట్రాల సమిష్టి కృషి కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెప్పారు. ప్రపంచం ప్రస్తుతం అనిశ్చితి, అస్థిరతతో కూడిన కాలం గుండా వెళ్తున్నప్పటికీ.. భారత్ ఆత్మవిశ్వాసంతో, దృఢ సంకల్పంతో తన వృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో, దేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మనం కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. వృద్ధి, ఎగుమతులకు కొత్త అవకాశాలను సృష్టించేం దుకు భారత్ అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేసిందని ఆయన నొక్కి చెప్పారు. ఈ ఒప్పందాలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఒక ముఖ్యమైన అవకాశాన్ని అందిస్తున్నాయని తెలిపారు. దేశ జనాభా డివిడెండ్‌ను దేశం కోల్పోలేని ఒక చారిత్రాత్మక అవకాశంగా ప్రధాని మోడీ అభివర్ణించారు. నాణ్య మైన విద్య, డిమాండ్‌కు అనుగుణమైన నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలతో యువతల కోసం సరైన వ్యవస్థను సృష్టించాలని ఆయన పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ దార్శనికతకు మహిళా నేతృత్వంలోని అభివృద్ధి ఒక మూలస్తంభమని గుర్తించారు. వ్యవసాయం, స్టార్టప్‌ల నుంచి సైన్స్, ఆవిష్కరణల వరకు నారీ శక్తి వివిధ రంగాలలో తన వంతు కృషి చేస్తోందని చెప్పారు.

## బోనకల్ నూతన ఎస్సై మాచినేని రవికి బిఆర్ఎస్ నాయకుల ఘన సన్మానం




**బోనకల్, జూన్ 11 ప్రజావేదిక ప్రతినిధి:**

బోనకల్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మాచినేని రవిని బోనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్సై రవి సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పోలీసు-ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరారు.

నూతన ఎస్సై మాచినేని రవి మాట్లాడుతూ, చట్ట పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని, ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, పార ప్రసాద్ , బంధం నాగేశ్వరరావు, వేమూరి ప్రసాద్, కాకాని శ్రీను, నాగరాజు , ఇటుకల శ్రీను, ఉద్దండూ, గ్రామ శాఖ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. బోనకల్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ మర్యాదపూర్వక సమావేశం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

## తాగిన మైకంలో బ్లేడు తో గొంతు కోసుకున్న యువకుడు....



**బోనకల్ జూన్ 11 ప్రజావేదిక ప్రతినిధి:**

బోనకల్ మండల పరిధిలో రావినూతల గ్రామానికి చెందిన తాళ్లూరు ప్రసాద్ (29) అనే యువకుడు తాగిన మైకంలో బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు 108 సిబ్బందికి కాల్ చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది కోట భానుసహాన్,తోటపల్లి రాజేష్ పూర్వ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్య సేవలు నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కొత్తపేట గ్రంథాలయాన్ని అభివృద్ధి చెయ్యాలని చైర్మన్ కు వినతి.




**-సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్.**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 11.**

బయ్యారం మండలం కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ గురువారం మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డిని జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గంధంపల్లి,కొత్తపేట పంచాయతీలో నిరుపయోగంగా ఉన్న గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసి ఈ ప్రాంత యువతీ,యువకులకు ఉపయోగపడేలా పాత భవనాన్ని అభివృద్ధి చేసి అందులో పుస్తకాలను అందుబాటులోకి తెచ్చి గ్రంథాలయాల ఆధునికీకరణ,పుస్తకాల కొరత తీర్చడం మౌలిక వసతుల కల్పించి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే ఈ ప్రాంత యువకులకు సహకరించాలని కోరారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ ని శాలువాతో సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ఘనంగా సన్మానించారు.సర్పంచ్ వెంట వార్డు సభ్యులు భూక్య శ్రీనివాస్,సాల్కు కిషన్,నాగమ్మ మదన్,రాందాస్,బలుసు రాము తదితరులు ఉన్నారు.

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇన్స్పైరేషన్ అవార్డు గ్రహీత డాక్టర్ రమేష్ కు సన్మానం .

**కల్లూరు జూన్ 11ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి**



కల్లూరు లోని ప్రాంతీయ వైద్యశాలలో గురువారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇన్స్పైరేషనల్ అవార్డు సర్జన్ 2026 బి .రమేష్ కు అవార్డు ప్రధాన పట్ల వైద్యశాలలో సిబ్బంది పుష్పగుచ్చాలతో శాలువా లతో ధన సత్కారం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేదలకు రోగులకు కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ సేవలందిస్తూ ప్రజల మన్ననలను పొందానని ఏపీజే అబ్దుల్ కలాం ఇన్స్పైర్ నేషనల్ అవార్డు 2026 సర్జన్ అవార్డు ఇవ్వడం పట్ల తను సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడంతో చాలా ఆనందదాయకమనిఅన్నారు .అవార్డు రావడంలో ఆసుపత్రి సిబ్బంది వలనే ఈ గుర్తింపు లభించిందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి జూనియర్ అసిస్టెంట్ మధు స్టాఫ్ నర్స్, ఆసుపత్రి కార్మికులు రాష్ట్ర కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేము రాంబాబు ఆసుపత్రి కార్మికుల జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి వంశీ లతోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఐఎఫ్ టీయు ఆధ్వర్యంలో నేడు బయ్యారంలో భారీ ప్రదర్శన..!

**-కార్మికుల వేతనాలు పెంచేంతవరకు ఉద్యమం ఆగదు..!**

**-తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ పిలుపు !**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 11.**

బయ్యారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో గల పెంకు ఫ్యాక్టరీల యజమానులు ఆ ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులను శ్రమ దోపిడీ చేస్తూ పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు.

గురువారం మహబూబాబాద్ మండల కేంద్రంలో గల న్యూ డెమోక్రసీ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ మాట్లాడుతూ జిల్లాలో గల పెంకు ఫ్యాక్టరీల యజమానులు వారి వారి



ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులను నిజంగానే శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆవేదన చెందారు. పనిముట్ల యంత్రాలు వచ్చిన నుండి కార్మికులకు పని దొరకడం లేదని అది ఆసరా చేసుకున్న బడ వ్యాపారస్తులు పూర్తి నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని వెతుక్కోచుకొని వారికి పని కల్పిస్తామని మాయ మాటలు చెప్పి పనిలో పెట్టుకొని వారి చేత రాత్రింబవళ్లు వెట్టి సాకిరి చేయించుకొని వారికి సరిపడా వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. సాక్షాత్తు మహబూబాబాద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గల పెంకు ఫ్యాక్టరీల యజమానులు మాత్రం నిజంగా వారి ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులను పీక్కు తింటున్నారు అన్నారు. పెంకు ఫ్యాక్టరీల కార్మికుల చేత బయ్యారం మండలం కేంద్రం ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నిర్వహించే భారీ ప్రదర్శనకు 12 జూన్ 2026 రోజున కార్మికులు పెద్ద ఎత్తున హాజరై ప్రదర్శనను విజయవంతం చేయాలని అన్నారు. నేడు తమ పార్టీ ఆధ్వర్యంలో తీసుకోబోయే నిర్ణయాలతో ప్రభుత్వం కార్మికులకు శ్రమకు తగ్గ వేతనంతో పాటు న్యాయం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ ఆయా ఫ్యాక్టరీలలో ఉన్న కార్మికులను ఆహ్వానిస్తూ పిలుపునిస్తున్నామన్నారు.

# 42 రోజుల పాటు కొనసాగిన మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమం విజయవంతం

**బోనకల్, జూన్ 11ప్రజావేదిక ప్రతినిధి**

బోనకల్ మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం గురువారం 42వ రోజుతో విజయవంతంగా ముగిసింది. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మే 1వ తేదీన ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, కార్మికులు, ప్రజలకు చల్లని మజ్జిగ అందించి దాహార్తిని తీర్చారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేదే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, సంఘ సభ్యులు, స్వచ్ఛంద సేవకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. 42 రోజుల పాటు నిరంతరంగా మంచినీటి పంపిణీ చేపట్టిన కొణతాలపల్లి నాగేశ్వరరావు -- కృష్ణవేణి దంపతులను ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు. వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి వివిధ వర్గాల ప్రజలు, దాతలు విశేషంగా స్పందించడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన ప్రతి దాత సేవాభావాన్ని కొనియాడారు.

అనంతరం ఈ మహత్తర కార్యక్రమాన్ని ముందుండి నడిపించి విజయవంతం చేసిన ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేదే వెంకటేశ్వరరావును సంఘ నాయకులు శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం చివరి రోజు కీర్తిశేషులు బానోతు గణేష్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మజ్జిగ ఖర్చులు భరించారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమం అభినందనీయం, బోనకల్ మండల కేంద్రంలో



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిరంతరంగా నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం అభినందనీయమని సీపీఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు , మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండుతున్న ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

ప్రతిరోజూ ప్రయాణికులు, కార్మికులు, రైతులు మరియు సాధారణ ప్రజలకు ఉచితంగా మజ్జిగ అందించడం గొప్ప మానవతా సేవ అని కొనియాడారు. సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమానికి సహకరించడం హర్షణీయమన్నారు.

ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు పరస్పర సహకార భావనను బలోపేతం చేస్తాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు, దాతలు, స్వచ్ఛంద సేవకులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

వక్తలు మాట్లాడుతూ, ప్రజల కోసం చేపట్టిన ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, భవిష్యత్తులో కూడా ఆర్యవైశ్య సంఘం మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, దాతలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దశ దిన కర్మలో పాల్గొన్న బయ్యారం సర్పంచ్.



-గుగులోత్ శాంతి కిషన్ నాయక్.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 11.**

బయ్యారం గ్రామపంచాయతీ 7వ వార్డు సభ్యురాలు ఎట్టి సరీత తండ్రి బచ్చలి వెంకన్న దశ దిన కర్మల్లో సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్,ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొని వెంకన్న చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు పెద్దినేని శాంత,శీలం సరోజన,బట్టు ఉమాదేవి,బానోత్ సునీత,నందగిరి భద్రయ్య,తాటి జనార్ధన్,కంకటి నారాయణ,పులి మల్లయ్య,ఆకునూరి సూర్యనారాయణ,నందిపాటి బవాణి,కంకటి నారాయణ,తుపాకుల సతీష్,నిమ్మల సోమిరెడ్డి,పందిరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ భూక్యా కాళోజీ



తల్లాడ జూన్.11. ప్రజావేదిక న్యూస్ :

తల్లాడ మండలం తెలగవరం గొల్లమందల రవీంద్రబాబుసుగుణ గార్ల ముద్దుల కుమారుడు వేర్లిన్(లక్కీ) అన్నప్రాసన కార్యక్రమానికి విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించిన తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ భూక్య కాళోజీ.ఉపాసర్పంచ్ నరసింహారావు.నాగబాబు.బద్దు.యేసు.నరేష్.యేసుదాసు మస్తాన్.ప్రకాష్ రావు. నరసింహారావు.అప్పారావు.వారాల అజయ్. నరసింహారావు తదితరులు హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.

## మార్తమ్మకు ఘనంగా నివాళులు అర్పించిన లింగాల రవికుమార్..



**చింతకాని జూన్ 11 ప్రజా వేదిక న్యూస్**

ప్రముఖ గాయకుడు పాగి వెంకన్న మాతృమూర్తి పాగి మార్తమ్మ, ఇటీవల మృతి చెందగా చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో స్వగృహం వద్ద బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, పాగి మార్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## ట్యాంకర్‌పై అమెరికా దాడి..

**మృతుల్లో విశాఖ నావికుడు పట్నాల సురేష్**

**ఒమన్ తీరంలో చమురు ట్యాంకర్‌పై అమెరికా సైన్యం దాడి**

**దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మృతి, 21 మందికి గాయాలు**

**మృతుల్లో విశాఖపట్నంకు చెందిన చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేష్**

**త్వరలో 15వ వివాహ వార్షికోత్సవం జరుపుకోవాల్సి ఉండగా విషాదం**

గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో అమెరికా సైనిక బలగాలు జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంకు చెందిన వ్యక్తి ఉండటంతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించడమే కాకుండా, అమెరికా ప్రభుత్వానికి తన నిరసనను బలంగా తెలియజేసింది.జూన్ 10న 'ఎంటీ సెటెబెల్లో' అనే చమురు ట్యాంకర్‌పై అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) దాడి చేసింది. ఇరాన్‌పై విధించిన ఆంక్షలను ఉల్లంఘిస్తూ చమురు రవాణా చేస్తున్నారని, తమ ఆదేశాలను పాటించకపోవడంతోనే నౌకలోని ఇంజిన్ రూమ్‌ను లక్ష్యంగా చేసుకుని దాడికి పాల్పడినట్లు అమెరికా ప్రకటించింది. ఈ దాడి ప్రభావంతో నౌకలో భారీగా మంటలు చెలరేగాయి.ఈ దుర్ఘటనలో విశాఖకు చెందిన చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేష్ (44), డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఫిట్టర్ శివానంద్ చౌరాసియా మరణించారు. సురేష్‌కు భార్య భార్గవి, ఇద్దరు కుమారులు ఉన్నారు. మరికొద్ది రోజుల్లో తన 15వ వివాహ వార్షికోత్సవం జరుపుకోవాల్సి ఉండగా ఈ విషాదం చోటుచేసుకుంది. తన భర్త శాశ్వతంగా దూరం కావడంతో భార్య భార్గవి కన్నీరుమున్నీరవుతున్నారు. గత ఐదు నెలలుగా విధుల్లో ఉన్న సురేశ్ త్వరలోనే ఇంటికి రావాల్సి ఉందని, ఇందుకోసం ఆయన ఇప్పటికే అనుమతి కూడా పొందినట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నేలకొండపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి..





నేలకొండపల్లి జూన్ 11 ప్రజా వేదిక న్యూస్ :

నేలకొండపల్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ రెవెన్యూ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి, చేతుల మీదగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 26 మందికి 9 లక్షల సీఎం రిలీఫ్ పండు చెక్కులను పంపిణీ చేసిన తంబులు దయాకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నెల్లూరి భద్రయ్య, ఎడవల్లి శ్రీనివాసరావు బొడ్డు బొందయ్య, ఏగినాటి లక్ష్మీ నరసయ్య, ఆయా గ్రామాల చెందిన సర్పంచులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ బీజేపీ పనే

**నేలకొండపల్లి జూన్ 11 ప్రజా వేదిక న్యూస్**

నేలకొండపల్లి :బిజెపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, ఆరోపించారు. గురువారం నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి పన్నిన కుట్రలో భాగమే ఈ తిరస్కరణ అని ఆయన ఆరోపించారు. మీనాక్షి నటరాజన్ లాంటి నాయకులు రాజ్యసభలో ఉంటే బిజెపి కుట్రలు సాగవనే ఆమే నామినేష ను తిరస్కరించారని ఆయన ఆరోపించారు. బీజేపీ ఒత్తిడితోనే ఎన్నికల సంఘం మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారని ఆయన మండిపడ్డారు....

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండు జానయ్య నెలకొండపల్లి మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు పొట్ట పంజర రవి పాలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గట్టికొండ విజయ్ మండల యువజన



కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండు మహేష్ తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల




**ఫస్టియర్, సెకండియర్ జనరల్, ఒకేషనల్ ఫలితాలు అందుబాటులో**

**అధికారిక వెబ్సైట్లలో మార్కుల మెమోలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు**

**హాల్ టికెట్ నంబర్ ద్వారా ఫలితాలు తెలుసుకునే అవకాశం**

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ముఖ్యమైన అప్‌డేట్. తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల 2026 ఫలితాలను విడుదల చేసింది. మే 13 నుంచి మే 21 వరకు జరిగిన ఈ పరీక్షలకు హాజరైన ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులు తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు.ప్రధాన పరీక్షల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థుల కోసం బోర్డు ఈ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించింది. జనరల్, ఒకేషనల్ విభాగాలకు చెందిన మొదటి, రెండో సంవత్సరం ఫలితాలను ఒకేసారి అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్‌ను ఉపయోగించి మార్కుల మెమోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఫలితాలు చెక్ చేసుకునే విధానం:

ముందుగా అధికారిక వెబ్‌సైట్లయిన సందర్శించాలి.

హోమ్‌పేజీలో కనిపించే 'ఙూాాజు 2026 =వంబశ్రీ' లింక్‌పై క్లిక్ చేయాలి.ఆ తర్వాత ఫస్ట్ ఇయర్ లేదా సెకండ్ ఇయర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.జనరల్ లేదా ఒకేషనల్ స్ట్రీమ్‌ను ఎంపిక చేసుకుని, మీ హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేయాలి.బటన్‌పై క్లిక్ చేయగానే మీ మార్కుల మెమో స్క్రీన్‌పై కనిపిస్తుంది.

భవిష్యత్ అవసరాల కోసం ఈ మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకుని, ప్రింట్ తీసుకోవడం మంచిది.